క్లుప్తంగా

ఆనంద్ విజయం కోసం పూజలు

విశాఖ విద్య: పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆడారి ఆనంద్ కుమార్ గెలుపు కోరుతూ 90వ వార్డు పార్టీ సీనియర్ నాయకులు చుక్కా ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం విస్తృత ప్రచారం చేశారు. ముందుగా వార్డు పరిధిలోని లక్ష్మీనగర్-ఎఫ్ బ్లాక్‌లోని శ్రీ ఉమా శంకర గణపతి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఆడారి ఆనంద్ కుమార్ విజయం సాధించేలా స్వామి వారి ఆశీస్సులు ఇవ్వాలని కోరారు. ఆనంద్ కుమార్, పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు.

ఆలయ సందర్శనకు రండి



ఆడారి ఆనంద్‌కు వినతి పత్రం అందజేస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

మల్కాపురం : జీవీఎంసీ 60వ వార్డు శ్రీహరిపురం, వాయుపుత్రకాలనీలో యాదవ సంఘం ప్రతినిధులు వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్‌ను శనివారం కలిశారు. తమ ప్రాంతంలో సొంత నిధులతో శ్రీకృష్ణుని ఆలయాన్ని నిర్మించుకున్నామని, ఆలయాన్ని సందర్శించాలని ఆడారి ఆనంద్‌ను కోరారు. మండప నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆలయ సందర్శనకు వస్తానని, తనవంతు సాయం అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు. వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక వైద్యానికి భరోసా



ఆనంద్‌కుమార్‌కు బాలిక సమస్యను వివరిస్తున్న తల్లి

మల్కాపురం : మందబుద్ధి లోపంతో బాధపడుతున్న ఓ చిన్నారి వైద్యానికి వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ భరోసా ఇచ్చారు. నక్కవానిపాలెం పార్టీ కార్యాలయానికి 60వ కార్పొరేటర్ పీవీ సురేష్ సాయంతో బాధిత చిన్నారిని వెంటబెట్టుకుని బాలిక తల్లి ఆడారి ఆనంద్‌సాయం కోరేందుకు వచ్చింది. తన కుమార్తె మధుశ్రీ వయసు పదేళ్లని, మందబుద్ధితో పాటు అనారోగ్య సమస్యలున్నాయని ఆడారి ఆనంద్ దృష్టికి తీసుకువెళ్లింది. ఆస్పత్రులకు తీసుకు వెళ్తే వైద్యానికి ఎక్కువ డబ్బులు అడుగుతున్నారని, అంత చెల్లించే స్తోమత లేదని ఆవేదన వ్యక్తం చేసింది. స్పందించిన ఆడారి వెంటనే షీలానగర్‌లోగల కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు. బాధిత చిన్నారికి వైద్యం అందించాలని సూచించారు. దీంతో బాలిక తల్లి ఆడారి ఆనంద్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపింది.

రైల్వే నుంచి రూ.2.58 కోట్ల పన్ను వసూలు



పన్ను వసూలు రసీదుని జెడ్సీ కృష్ణకు అందిస్తున్న ఆర్వోలు బాబూరావు, రాజ్యలక్ష్మి

కంచరపాలెం: జీవీఎంసీ జోన్-5కు రైల్వే నుంచి రూ.2.58 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేసినట్లు అసిస్టెంట్ కమిషనర్లు(రెవెన్యూ) బాబూరావు, రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం విశాఖ రైల్వే నుంచి పెద్ద మొత్తంలో ఆస్తి పన్ను వసూలు చేసి జ్ఞానాపురంలోని కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణకు అందజేశారు. రెవెన్యూ సిబ్బందిని ఆయన అభినందించారు.

అడుగడుగునా అదే ఆదరణ



మహిళలతో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్ కుమార్

- పలు హామీలతో సాగిన వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ప్రచార యాత్ర
- ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు
- పార్టీలో చేరిన 89వ వార్డు ఆదర్శనగర్ యువకులు

గోపాలపట్నం: సమస్యలు తెలుసుకున్నా..ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే వాటిని పరిష్కరిస్తానని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం ఆదర్శనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఆడారి ఆనంద్‌కుమార్‌కు సమస్యలు చెప్పుకుంటే కచ్చితంగా పరిష్కారమవుతాయన్న భావన ప్రజల్లో ఉంది. అందుకనే ఆయన ఎన్నికల ప్రచారానికి వస్తున్నారని తెలుసుకున్న ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు తరలివచ్చారు. విద్యుత్ స్తంభాలు, రహదారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని ఆయన కోరారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆయన ఆప్యాయంగా పలకరించారు.

విద్యార్థులతో కాసేపు.. ఆదర్శనగర్‌లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఆడారి ఆనంద్ కలిశారు. వారితో కొద్దిసేపు ముచ్చటించారు. పాఠశాలలో చదువులు ఏవిధంగా ఉన్నాయో ఆరా తీశారు. మీకు ట్యాబ్‌లిచ్చారా.. వాటి ద్వారా మీ చదువులు ఏవిధంగా సాగుతున్నాయని అడిగారు. మీ తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు ఉన్నాయా మధ్యాహ్న భోజనాలు బాగుందా అంటూ విద్యార్థులతో ముచ్చటించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వచ్చిన తరువాత పాఠశాలలు ఏవిధంగా అభివృద్ధి చెందాయో వివరించారు. ఎన్నికల పరిశీలకురాలు పేడడ రమణి కుమారి, 89వ వార్డు క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, డీకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దొడ్డి కిరణ్, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జ్ గేదెల మురళీ కృష్ణ, మాజీ కార్పొరేటర్ అయితంశెట్టి కోటేశ్వరరావు, మళ్ల శ్రీనివాసరావు, సేవాదళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గవర నాయుడు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఆనంద్ కుమార్



ఆదర్శనగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న ఆడారి

ప్రభుత్వ పాలన మెచ్చి...



యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆడారి ఆనంద్

ఆదర్శనగర్‌కు చెందిన పలువురు యువకులు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఆడారి ఆనంద్ కుమార్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని వారంతా ఆడారిని కోరారు. దీనిపై స్పందించిన ఆయన గతంలో మెగా జాబ్‌మేళా నిర్వహించి, 2వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. కమ్యూనికేషన్స్ స్కిల్స్ లేకపోవడంతో కొందరు సెలక్ట్ కాలేదన్నారు. అందుకోసం కమ్యూనికేషన్ స్కిల్స్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎన్నికల అనంతరం ఈ ప్రాంతంలో జాబ్‌మేళా నిర్వహిస్తామని తెలిపారు. అందరికి అండగా ఉంటానని..ప్రజాసేవ చేసేందుకు ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు.

మీ విజయానికి సైనికుల్లా పనిచేస్తాం

- వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు ఆటో కార్మికుల మద్దతు
- పారిశ్రామిక ప్రాంత ఆటో సంఘాల నేతలతో ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్



హాజరైన ఆటో సంఘాల నేతలు, కార్మికులు

మల్కాపురం : నిరుపేదలకు అండగా ఉన్నారు. కష్టం వస్తే నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. అటువంటి నేత ఎమ్మెల్యేగా ఎన్నికైతే పేదల బతుకులు బాగుపడతాయి..అందుకే తామంతా వైఎస్సార్‌సీపీ విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు మద్దతు తెలుపుతున్నామని పారిశ్రామిక ప్రాంత ఆటో యూనియన్ సంఘాలు ప్రతినిధులు, కార్మికులు స్పష్టం చేశారు. సింధియా నుంచి జింక్ వరకు గల పలు ఆటో యూనియన్ సంఘాల నేతలు, కార్మికులు శనివారం 59వ వార్డు పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. వీరంతా ఆడారి ఆనంద్‌కుమార్‌ను కలిశారు. మేమంతా మీ వెంటే పయనిస్తామని, వచ్చే ఎన్నికల్లో మీ విజయానికి సైనికుల్లా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ వాహనమిత్రా ద్వారా ఆటో కార్మికులకు ఏటా రూ.10 వేలు అందజేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఆటో కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన గొప్ప మనసున్న ముఖ్యమంత్రి మన జగనన్న అని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందన్న విషయం అందరూ గుర్తుంచుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం చేసిన మేలు మర్చిపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో 40,58,60,61,62వ వార్డుల కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, లావణ్య, పి.వి.సురేష్, కొణతాల సుధ, బల్లా లక్ష్మణరావులతో పాటు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్ యాదవ్, నాయకులు పిలక రామ్మోహన్‌రెడ్డి (రాము), జీ.వీ.ఎస్.ఎన్ రాజు (కేబుల వాసు), తోనంగి వెంకటరమణి యాదవ్, దాట్ల శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

సత్తెమ్మతల్లికి వేడుకగా అభిషేకం



ఆలయం వద్ద దీపాలను వెలిగిస్తున్న భక్తులు



అమ్మవారి కోసం ఘటాలతో ఎదురుచూస్తున్న భక్తులు

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు కాకానినగర్‌లోని సత్తెమ్మతల్లి అమ్మవారి పండగ మహోత్సవంలో భాగంగా శనివారం పసుపు కుంకుమతో అభిషేకం వేడుకగా జరిగింది. పండగ మహోత్సవంలో భాగంగా ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాది పూజలు అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుంచి ఊరేగింపుగా ఎయిర్‌పోర్టు సమీపంలో ఉన్న పుట్ట వద్దకు వెళ్లి, పూజలు నిర్వహించిన అనంతరం ఆ మట్టిని తీసుకొని వచ్చారు. అనంతరం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. కాకానినగర్, బుచ్చయ్య నగర్, కనకమహాలక్ష్మి నగర్, విమాన్ నగర్, వినోద్ నగర్, సాకేతపురం, దుర్గాపురం గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద మహిళా భక్తులచే దీపాలను వెలిగించారు. సాయంత్రం 3గంటల నుంచి అమ్మవారి ఉత్సవ మూర్తులను ప్రత్యేక పల్లకిలో పురవీధుల్లో ఊరేగించారు. మహిళల కోలాటాలు, డప్పు వాయిద్యాలు, దుర్గామాత వేషధారణల నడుమ అమ్మవారి ఊరేగింపు అత్యంత కోలాహలంగా సాగింది. మహోత్సవంలో భాగంగా మూడోరోజైన ఆదివారం అమ్మవారి ఘటాలు ఊరేగింపు, సాయంత్రం 4గంటలకు పరస మహోత్సవం అత్యంత వేడుకగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని నిర్వాహక కమిటీ నేతలు సమ్మెట్ల రామకృష్ణ, పులపర్తి హరికృష్ణ, భాస్కర్ తెలిపారు.

62వ వార్డులో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం



కరపత్రాలను అందిస్తున్న పిల్లా రమాకుమారి

సింధియా : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు మరీ ముఖ్యంగా మహిళలకు చేసినంత మేలు మరే ముఖ్యమంత్రి చేయలేదని, అటువంటి పాలనలో పశ్చిమ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నంబర్ వన్‌గా నిలబెట్టడమే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీపడుతున్న పశ్చిమ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజారిటితో గెలిపించాలని యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి కోరారు. జీవీఎంసీ 62వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు భీశెట్టి గణేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, మహిళలు పాల్గొన్నారు.

సింహగిరి.. ఆధ్యాత్మిక ఝరి

సింహాచలం: సింహగిరిపై ఆధ్యాత్మిక వైభవంగా ఉట్టిపడుతోంది. లోక కల్యాణార్థం చేపట్టిన సుదర్శన నారసింహ మహాయజ్ఞం నాలుగోరోజు శనివారం వైభవంగా కొనసాగింది. యజ్ఞంలో పాల్గొన్న ఉభయదాతలతో పాటు స్వామి దర్శనానికి వచ్చిన భక్తజనంతో సింహగిరి కిటకిటలాడింది. యజ్ఞ ప్రాంగణం వేద ఘోషతో మార్మోగింది. ఉదయం స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి,శ్రీదేవి,భూదేవిలను ఒక పల్లకిలో, చక్రపెరుమాళ్‌ను వేరే పల్లకీలో అధిష్టంపజేసి ఆలయ ఉత్తరరాజగోపురం ఎదురుగా ఉన్న యజ్ఞశాలలోకి తిరువీధిగా తీసుకొచ్చి అధిష్టంపజేశారు. ఉభయదాతలకు కంకణధారణ చేసిన అనంతరం వేద మంత్రోచ్ఛరణలు పటిస్తూ యజ్ఞశాలలో ఐదు హోమకుండాల వద్ద యజ్ఞం నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటల సమయంలో పూర్ణాహుతి అనంతరం ప్రసాదాన్ని యజ్ఞంలో పాల్గొన్న ఉభయదాతలకు, భక్తులకు అందజేశారు. తదుపరి స్వామివారి ఉత్సవమూర్తుల చెంతన రామాయణం, భాగవతం, విష్ణుపురాణం, నృసింహ సహస్రనామం, దివ్యప్రభంద పారాయణం, క్షేత్ర మహత్యం, సుదర్శన శతకంను వైదికులు పఠించారు. దేవస్థానం స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఇరగవరపు రమణాచార్యులు, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, అర్చకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున కుటుంబసమేతంగా, దేవదాయశాఖ ఏడీసీ కె.రామచంద్రమోహన్ సతీసమేతంగా యజ్ఞంలో పాల్గొన్నారు.

యల్లపువానిపాలెంలో ముత్తంశెట్టి ప్రచారం



యల్లపువానిపాలెంలో ఓటు అభ్యర్థిస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

గోపాలపట్నం: భీమిలి నియోజవకవర్గానికి చెందిన జీవీఎంసీ 89వ వార్డు యల్లపువాని పాలెంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పలు చోట్ల మహిళలు హారతులతో, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. యల్లపువానిపాలెంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందించారని, ఆయన నాయకత్వం రాష్ట్రానికి అవసరమన్నారు. వార్డు క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి గేదెల మురళీ కృష్ణ , వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ



రన్ ఫర్ జీసస్ ర్యాలీలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్



గోపాలపట్నంలో రన్ ఫర్‌జీసస్‌లో పాల్గొన్న క్రైస్తవులు

సింధియా : జీవీఎంసీ 62వ పరిధిలోని పలు ప్రాంతాల్లో గుడ్‌ఫ్రైడే వేడుకల్లో భాగంగా స్పిరిట్ ఆఫ్ యూనిట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. ముందుగా క్రీస్తు సిలువ మార్గాన్ని అనుసరిస్తూ పురవీధుల్లో పర్యటిస్తూ ప్రజలకు పవిత్ర గ్రంథం విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ శాంతికి చిహ్నమైన ఏసుప్రభు బోధనలు నేటి తరానికి ఆదర్శమన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీనే గెలిపించాలని కోరారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, స్పిరిట్ ఆఫ్ యూనిట్ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జయప్రకాష్‌నగర్‌లో..

గోపాలపట్నం: గుడ్ ఫ్రైడే తరువాత రోజైన శనివారం క్రీస్తు భక్తులు భక్తిశ్రద్ధలతో రన్‌ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. జయప్రకాష్‌నగర్ ఎరుసలేమ్ చర్చ్ సంఘ సభ్యులు ర్యాలీ నిర్వహించగా.. చర్చ్‌సంఘ కాపరి ఏజిల్ బ్లెస్సీ ప్రారంభించారు. చర్చ్ వద్ద నుంచి గోపాలపట్నం బంక్ వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో కల్వరి క్రైస్ట్ చర్చ్ పాస్టర్ కె. జాన్ లివింగ్ స్టన్‌సుధాకర్, రాజ్ గ్రేస్ సమర్పణ రాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న స్వీప్ టీమ్ సభ్యులు

గోపాలపట్నం: గోపాలపట్నం గాయత్రి డిగ్రీ కళాశాలలో స్వీప్ టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో సోమేశ్వరరావు మాట్లాడుతూ ఓటుహక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో మన ఓటు మన భవిష్యత్తు అని వివరించారు. ఆర్‌ఐ సురేష్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఏవిధంగా పనిచేస్తాయి.. ఓటు వేసే విధానాన్ని వివరించారు. అంతే కాకుండా ఓటర్ హెల్ప్‌లైన్, సీవిజిల్, సువిధ యాప్‌లగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ టీమ్ సభ్యులు, సచివాలయ ఉద్యోగులు దామోదర్, ఉదయ్, రాజారావు, భీమ్‌నాయుడు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు వివరిస్తూ...



58వ వార్డు పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్న గృహసారథులు,సచివాలయ కన్వీనర్లు

మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పలు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గృహసార థులు, సచివాలయ కన్వీనర్లు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అందజేసిన సంక్షేమాన్ని డోర్ టూ డోర్ వెళ్లి వివరించారు. దీనిలో భాగంగ 58వ వార్డు పిలకవానిపాలెం, గుల్లలపాలెం, ఎక్స్‌సర్వీస్‌మెన్‌కాలనీ ప్రచారం నిర్వహించారు.

ఆడారి మాలతి ఇంటింటా ప్రచారం



దుర్గాపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా కార్పొరేటర్ ముర్రు వాణి, ఆడారి మాలతి

కంచరపాలెం: జీవీఎంసీ 57వ వార్డు పరిధి దుర్గాపురం, సాకేతపురం ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌లకు మద్దతుగా శనివారం సాయంత్రం వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి ఆధ్వర్యంలో ఆడారి ఆనంద్‌కుమార్ సతీమణి ఆడారి మాలతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా ప్రజలతో కొంత సేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటా ప్రజలు హారతులు పట్టి ఆడారి మాలతికి తిలకం దిద్దారు. కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ బాకీ శ్యామ్‌కుమార్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు పిన్నింటి అప్పలరాజు, జీవీఎంసీ 52,56,57 వార్డుల క్లస్టర్ ఇన్‌చార్జ్ పల్లా ఎర్నికుమార్ యాదవ్, దమ్ము గోవింద్, గణేశ్వరరావు, హేమలత, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెంగల ఈశ్వరరావు, జిల్లా యూత్ కార్యదర్శి రేసపు శ్రీనువాస్‌రెడ్డి, అప్పలరాజు, చిన్నిరెడ్డి, నాయకులు, బూత్ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం



అన్నప్రసాదాన్ని వడ్డిస్తున్న ప్రసాదరెడ్డి

విశాఖ విద్య: జీవీఎంసీ 90వ వార్డు లక్ష్మీనగర్ ఎఫ్-బ్లాక్‌లో వేంచేసి ఉన్న శ్రీ ఉమా శంకర గణపతి శ్రీ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. వేడుకలో భాగంగా స్వామి వారికి ఉదయం పంచామృతాలతో అభిషేకం జరిపించారు. వైఎస్సార్ సీపీ వార్డు సీనియర్ నాయకులు చుక్కా ప్రసాద్ రెడ్డి వేడుకల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



మాట్లాడుతున్న ఆర్‌వో హుస్సేన్ సాహెబ్

కంచరపాలెం: పశ్చిమ నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు, ఆయా పార్టీల రాజకీయ నాయకులు సహకరించాలని ఎన్నికల అధికారి (ఆర్‌వో) హుస్సేన్ సాహెబ్ పేర్కొన్నారు. జ్ఞానాపురం జోన్-5 జోనల్ కార్యాలయంలో సమావేశం మందిరంలో శనివారం సాయంత్రం పోలీస్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ సాహెబ్ మాట్లాడుతూ జ్ఞానాపురం, గోపాలపట్నం, జింక్ ప్రాంతాల కూడళ్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ బృందాలు నియోజకవర్గంలో పర్యటిస్తూ నిఘా మరింత పటిష్టంగా పనిచేయాలన్నారు. ఈ బృందాలు వెండి, బంగారం, నగదు, గంజాయి, మద్యం, మాదకద్రవ్యాలు తదితర వాటిని తరలించేవారిపై నిఘా పెట్టాలన్నారు. ఏసీపీ అన్నెం నరసింహామూర్తి మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రచారాలు, ర్యాలీలు, వాహనాలకు సంబంధించి అనుమతులు తప్పనిసరిగా తీసుకున్నారో లేదో చెక్ చేయాలన్నారు. కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, గాజువాక, గోపాలపట్నం, కంచరపాలెం, హార్బర్, ఎయిర్‌పోర్టు స్టేషన్లకు సంబంధించిన సీఐలు, ఎస్ఐలు, పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.